క్లుప్తంగా

పొంగులేటితో ఎమ్మెల్యే దొంతి మాటామంతి



నర్సంపేట : జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమంలో భాగంగా నిట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి పొంగులేటి రాగా ఆయన్ను స్థానిక ఎమ్మెల్యే మాధవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో అభివృద్ధి, ఇతర అంశాల చర్చించారు. మంత్రిని కలిసిన వారిలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, తదితరులున్నారు.

కాలం చెల్లిన మందుల సరఫరాపై విచారణ



వర్ధన్నపేట : పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఓ రోగికి కాలం చెల్లిన మాత్రల సరఫరాపై విచారణ చేపట్టినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మూర్తి తెలిపారు. ఆస్పత్రి ఆవరణలో విలేకరులతో మంగళవారం ఆయన మాట్లాడారు. కాలం చెల్లిన మాత్రల సరఫాకు బాధ్యులైన ఉద్యోగులకు మెమోలు సైతం ఇచ్చామన్నారు. ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న ఫార్మసిస్టులు విమలదేవి, శశిభూషణ్‌లను బాధ్యులుగా ప్రాథమికంగా నిర్ధారించి మెమో ఇచ్చినట్లు తెలిపారు. ఘటనపై డాక్టర్ విజయకుమార్‌ను విచారణ అధికారిగా నియమించినట్లు వివరించారు. సమగ్ర విచారణ అనంతరం చర్యలుంటాయని చెప్పారు.

విశ్వకర్మ జయంతి



సాక్షి నెట్‌వర్క్ : నల్లబెల్లి, దుగ్గొండి, రాయపర్తి, గీసుకొండ మండలాల్లో విశ్వకర్మ జయంతిని మంగళవారం వేడుకగా నిర్వహించారు. పలు ఆలయాల్లో మహాయజ్ఞం నిర్వహించారు. విశ్వకర్మ జెండాలను ఆవిష్కరించారు. విశ్వకర్మ చిత్రపటాలకు నివాళులర్పించారు. హైస్కూల్ విద్యార్థులు, ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేశారు.

టీపీటీఎఫ్ మండల కార్యవర్గం ఎన్నిక



మల్లయ్య, అధ్యక్షుడు

ఖానాపురం : టీపీటీఎఫ్ మండల కార్యవర్గాన్ని రాష్ట్ర కార్యదర్శి భోగేశ్వర్, జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా కరుణాకర్, సోమలక్ష్మి, కార్యదర్శులుగా సారయ్య, శోభారాణి, రమాదేవి, జిల్లా కౌన్సిలర్‌గా లక్ష్మీపతి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మల్లయ్య మాట్లాడారు. మండలంలో ఫెడరేషన్ బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

స్వామి వివేకానంద యూత్ కార్యవర్గం ఎన్నిక

రాయపర్తి : మండలంలోని కాట్రపల్లిలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ముద్రబోయిన శ్రీనివాస్, అధ్యక్షుడిగా ముప్పిడి మహేశ్, ఉపాధ్యక్షుడిగా చెన్నబోయిన విజయ్, ప్రధాన కార్యదర్శిగా బెల్లి నాగరాజు, కోశాధికారిగా చెన్నబోయిన సురేశ్, క్యాషియర్లుగా అందె వెంకటమల్లయ్య, బోనగిరి సతీశ్, గౌరవ సలహాదారులుగా కత్తి రాజు, చెన్నబోయిన సారయ్య, సభ్యులుగా కత్తి ఉప్పలయ్య, చెన్నబోయిన శ్రీనివాస్, బెల్లి సురేశ్, చెన్నబోయిన యాకయ్య, మామిండ్ల నగేశ్ ఎన్నికయ్యారు.

సన్మానం



దుగ్గొండి : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై ఇటీవల అవార్డు అందుకున్న మండలంలోని తిమ్మంపేటకు చెందిన భూమ రాజేందర్‌ను ఆయన నివాసంలో మెపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పులి దేవేందర్ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడారు. రాజేందర్ పేద పిల్లలను సొంత డబ్బుతో చదివిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పెండ్యాల యాదగిరి, కృష్ణ, చిరంజీవి, నీరటి రవి, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : మున్సిపల్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే



నర్సంపేట : జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజని కిషన్



రాచరిక పాలనకు చరమగీతం

● ఎమ్మెల్యే నాగరాజు

వర్ధన్నపేట : గడీల కోటలను బద్దలు కొట్టి రాచరిక పాలనకు చరమగీతం పాడి ప్రజాపాలన అందిస్తున్న శుభ తరుణమని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అభివర్ణించారు. ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ కార్యాలయాల్లో పట్టణంలోని తన క్యాంప్, మున్సిపల్ కార్యాయాల్లో మంగళవారం ఆయన జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఇల్లందలో ఇందిరా మహిళ శక్తి పథకం కింద ఏర్పాటు చేసిన ఇందిర మొబైల్ క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. స్వామి వివేకానంద విగ్రహం వద్ద బీజేపీ పట్టణ అధ్యక్షుడు పెద్దూరి రాజ్‌కుమార్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి జాతీయ జెండా ఎగరేసి మాట్లాడారు.

ఊరూరా జెండాల ఆవిష్కరణ

నర్సంపేట, రాయపర్తి, పర్వతగిరి, గీసుకొండ, ఖానాపురం, చెన్నారావుపేట, నల్లబెల్లి, దుగ్గొండి, సంగెం, దుగ్గొండి, నెక్కొండ, తదితర మండలాల్లో ప్రజాపాలన దినోత్సవం నిర్వహించారు. నర్సంపేట మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ గుంటి రజని కిషన్, మున్సిపల్ కమిషనర్ జోనాతో కలిసి జెండా ఆవిష్కరించారు. అలాగే సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు నల్ల మనోహర్‌రెడ్డితోపాటు గౌరవ అధ్యక్షుడు ఎర్ర జగన్ మోహన్‌రెడ్డి జెండా ఎగరేసి మాట్లాడారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. ఎంపీడీఓలు, తహసీల్దార్లు, ఏసీపీ నర్సయ్య, సీఐ బాబులాల్, తదితరులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.



నర్సంపేట రూరల్ : ఎంపీడీఓ కార్యాలయంలో..



పర్వతగిరి : జెండా ఎగరేస్తున్న ఎంపీడీఓ శంకర్



గీసుకొండ : జెండా ఎగరేస్తున్న సీఐ బాబూలాల్



ఖానాపురం : జెండా వందనం చేస్తున్న ఎస్సై



చెన్నారావుపేట:జెండా వందనం చేస్తున్న చైర్మన్



నల్లబెల్లి : జెండా ఎగరేస్తున్న తహసీల్దార్ కృష్ణ



నల్లబెల్లి : జెండా వందనం చేస్తున్న ఎంపీడీఓ



దుగ్గొండి: మండల పరిషత్ కార్యాలయంలో..



రాయపర్తి : మండల పరిషత్ కార్యాలయంలో..



నెక్కొండలో..



సంగెం : తహసీల్దార్ కార్యాలయంలో..

గోదాం నిర్మాణానికి స్థలం కేటాయించాలి



డీటీకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

చెన్నారావుపేట : మండలంలోని జల్లి గ్రామంలో గోదాం నిర్మాణానికి ప్రభుత్వ భూమి కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు తొగరు చెన్నారెడ్డి, మాజీ ఎంపీపీ బాదావత్ విజేందర్ కోరారు. ఈ మేరకు స్థానిక డిప్యూటీ తహసీల్దార్ రజినికి మంగళవారం వారు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. గ్రామంలోని పోచమ్మ గుడి సమీపంలోని ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతోందని తెలిపారు. సదరు స్థలంలో చెన్నారావుపేట సొసైటీ ఆధ్వర్యంలో 250 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాం నిర్మాణం చేపట్టాలని కోరారు. తద్వారా రైతులకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రైతులు రాజు, విజేందర్, యాట శ్రీను, స్వామి, మహేశ్, తదితరులున్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

పర్వతగిరి : పర్వతగిరి మండలంలోని దేవీలాల్‌తండాకు చెందిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ కుమారుడు చేతన్ ప్రథమ వర్ధంతి సందర్భంగా హనుమకొండలోని సహృదయ వృద్ధాశ్రమంలో మంగళవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు అతిథులుగా హాజరై చేతన్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం అన్నదానాన్ని ప్రారంభించి మాట్లాడారు. చేతన్ వర్ధంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో అన్నదానం చేయడం అభినందనీయమని చెప్పారు. కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు, పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, హసన్‌పర్తి మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



చేతన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

ఆటో బోల్తా.. ఇద్దరికి గాయాలు

వర్ధన్నపేట : ఆటో అదుపు తప్పి బోల్తా పడి ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని ఇల్లంద గ్రామ సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా.. మండలంలోని ఇల్లందకు చెందిన అశోక్ నడుపుతున్న ఆటో ఇల్లంద గ్రామం దాటగానే ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నాగరాజు చేయి విరిగిపోగా, ఆటోలో ప్రయాణిస్తున్న జఫర్‌గడ్ మండలంలోని ఒగులాపూర్‌కు చెందిన అశోక్‌కు గాయాలయ్యాయి. సీఐ శ్రీనివాసరావు, ఎస్సై ప్రవీణ్‌కుమార్ సిబ్బందితో ఘటన స్థలికి చేరుకుని గాయాల పాలైన ఇద్దరినీ అంబులెన్స్‌లో వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

రాగన్నగూడెంలో..

రాయపర్తి : మండలంలోని రాగన్నగూడెంలో ఎదురెదురుగా వచ్చిన రెండు ద్విచక్ర వాహనాలు ఒకదానికి మరొకటి ఢీకొనగా ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలిలా.. మండలంలోని పెర్కవేడు గ్రామానికి చెందిన బండి కుమార్, గైరబోయిన నవీన్ నడుపుతున్న వాహనాలు ఒకదానికి మరొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కుమార్, నవీన్ తీవ్ర గాయాలపాలు కావడంతో స్థానికులు వారిని స్థానిక చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విచారణ చేపట్టారు.

పరామర్శ



గీసుకొండ : మండలంలోని ఎలుకుర్తి హవేలిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు లడే రాజేశ్వర్‌రావుని అతడి తల్లి అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. తొలుత మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, మాజీ ఎంపీపీ బీమగాని సౌజన్య, సీఐ బాబూలాల్ పాల్గొన్నారు.

నివాళి



పర్వతగిరి : మండలంలోని కొంకపాకలో రజాకార్ల చేతిలో అమరులైన 15 మందికి స్తూపం వద్ద గ్రామస్తులు మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. తొలుత స్తూపానికి పూలమాలలు వేసి మౌనం పాటించారు.

తెలంగాణ విమోచన దినోత్సవం



నల్లబెల్లి : మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుక నిర్వహించారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి తడుక అశోక్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

‘జాతీయ గీతం ఆలపించకపోవడం దురదృష్టకరం’

వర్ధన్నపేట : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించకపోవడం దురదృష్టకరమని బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీల నాయకులు మహేందర్ రెడ్డి, గుజ్జ గోపాల్‌రావు వేర్వేరుగా మంగళవారం నిర్వహించిన సమావేశాల్లో విమర్శించారు. మాజీ ఐపీఎస్ అధికారి అయి ఉండి ఎమ్మెల్యే నాగరాజు జాతీయ గీతాన్ని ఆలపించకపోగా తెలంగాణ అధికార గీతాన్ని సైతం రెండు చరణాలతో ముగించడం జాతిని అవమానించడమే అని ధ్వజమెత్తారు. గీతం ఆలపించే అవకాశం లేకుంటే కనీసం సౌండ్ సిస్టమ్ సైతం ఏర్పాటు చేయాల్సిందని పేర్కొన్నారు.

నేడు వాహనాల వేలం

నర్సంపేట రూరల్ : నర్సంపేటలోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో నేడు (బుధవారం) ఇటీవల పలు కేసుల్లో పట్టుబడిన వాహనాలను వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ సీఐ నరేశ్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఏఈఎస్) మురళీధర సమక్షంలో వేలం ఉంటుందని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వ్యక్తులు ఉదయం 9 గంటలకు ఆధార్ జిరాక్స్ ప్రతులతో నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్‌కు హాజరుకావాలని సూచించారు. వేలంలో పాల్గొని అవకాశాన్ని వినియోగించుకోవాలని చెప్పారు.

హనుమాన్ ఆలయాన్ని తొలగించొద్దు



ఖానాపురం : మండలంలోని వేపచెట్టుతండాలోని హనుమాన్ ఆలయాన్ని తొలగించొద్దని తండావాసులు కోరారు. ఈ మేరకు ప్లకార్డులతో ఆలయం ఎదుట నిరసన తెలిపారు. ఆలయాన్ని తొలగించవద్దంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా తండావాసులు మూడు కీర్య, మూడు దేవి, బానోత్ వెంకన్న విలేకరులతో మాట్లాడారు. జాతీయ రహదారి నిర్మాణాన్ని అడ్డుగా ఉందంటూ ఆలయాన్ని తొలగించేందుకు యత్నించడం సరికాదన్నారు. అనేక ఏళ్లుగా తాము ఆలయంలో పూజలు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయాన్ని తొలగించేందుకు యత్నిస్తే ఊరుకునేది లేదన్నారు. కార్యక్రమంలో ధరావత్ హేమ, బాదావత్ గ్యానీ, గుగులోతు సరిరాం, మూడు రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ విగ్రహ ఏర్పాటు తగదు



నర్సంపేట : తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నర్సంపేట : తెలంగాణ తల్లి విగ్రహం కోసం కేటాయించిన స్థలంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సరికాదని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి అన్నారు. ఆ పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పద్మ ప్రసాద్, దేవోజు తిరుమల సదానందం, రజిత చంద్రమౌళి, రామసహాయం శ్రీదేవి సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలో తెలంగాణ తల్లి చిత్రపటానికి బీఆర్‌ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతపల మాలతి సోమేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు, మాజీ సర్పంచ్‌లు దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండలంలోని బొల్లోనిపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆ పార్టీ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, బీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి, నాయకులు క్కొర్ల శ్రీనివాస్ గౌడ్, ఊడుగుల ప్రవీణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, పీఏసీఎస్ చైర్మన్ మారం రాము ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం సూరయ్య, రాము మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కొమ్ము రమేశ్, భిక్షపతి, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : మండలంలోని మొరిపిరాలలో బీఆర్‌ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, జినుగు అనిమిరెడ్డి, ఆకుల సురేందర్‌రావు, మధు, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నమిండ్ల సురేశ్, మాజీ ఎంపీటీసీ శ్రీను, నాయకులు కుమారస్వామి, బానోతు గణేశ్, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ లక్ష్యంగా కార్యాచరణ



నల్లబెల్లి : ప్రతిజ్ఞ చేయిస్తున్న కార్యదర్శి రజిత



దుగ్గొండి: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, సిబ్బంది

సాక్షి నెట్‌వర్క్ : ప్రభుత్వం స్వచ్ఛభారత్ లక్ష్యంగా స్వచ్ఛతా హీ సేవా, ఇతర కార్యక్రమాలు చేపడుతోందని నల్లబెల్లి, దుగ్గొండి ఎంపీడీఓలు నర్సింహమూర్తి, లెక్కల అరుంధతి, నెక్కొండ తహసీల్దార్ రాజ్‌కుమార్ తెలిపారు. నల్లబెల్లి, దుగ్గొండి, నెక్కొండ, పర్వతగిరి మండలాల్లోని గ్రామాల్లో మంగళవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను అధికారులు ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో ప్రజలు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. పక్షోత్సవాలను విజయవంతం చేసేలా 100 గంటలు సేవకు కేటాయిస్తానని అధికారులు, సిబ్బంది, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. పలు గ్రామాల్లో, కేజీబీవీల్లో విద్యార్థులు, గ్రామస్తులతో ర్యాలీలు నిర్వహించారు.



నెక్కొండ : ర్యాలీలో తహసీల్దార్, సిబ్బంది

చెరువు భూముల కబ్జాపై విచారణ



సర్వే చేస్తున్న రెవెన్యూ, ఐబీ అధికారులు

నల్లబెల్లి : మండలంలోని తుమ్మలకుంట, యాపలకుంట చెరువు భూముల కబ్జాపై అధికారులు విచారణ చేపట్టారు. రెవెన్యూ, ఐబీ శాఖల అధికారులు సర్వే చేయడానికి మంగళవారం చేరుకున్నారు. తుమ్మలకుంట, యాపలకుంట చెరువు భూములను కబ్జా చేశారని ఆయకట్టు రైతులు గతంలో రెవెన్యూ, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సర్వే నివేదిక ఇవ్వాలని రెవెన్యూ, ఐబీ అధికారులను నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్ కోరారు. దీంతో ఐబీ డీఈ రవి, ఏఈ పవిత్ర, ఆర్ఐ కార్తీక్, సర్వేయర్ మల్లయ్య సర్వే కోసం తుమ్మలకుంట చేరుకున్నారు. సర్వే చేయాల్సిన భూమిలో వర్షం నీరు నిల్వడంతో వాయిదా వేసుకున్నారు. ఆదిరెడ్డి అనే వ్యక్తి పట్టా చేసుకున్న స్థలాన్ని యాపలకుంట ప్రభుత్వ భూమిగా గుర్తించారు. తనకు పట్టాపాస్ బుక్ ఉన్నట్లు ఆదిరెడ్డి విచారణ అధికారులకు చూపించారు. ఆదిరెడ్డితో, రైతులతో అధికారులు వేర్వేరుగా మాట్లాడి వివరాలు నమోదు చేసుకున్నారు. తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామని అధికారులు తెలిపారు.

ప్రధాని మోదీ జన్మదిన వేడుక

నల్లబెల్లి : మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తడుక అశోక్ గౌడ్ కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు, స్థానికులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. మోదీ పాలనను కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తడుక వినయ్, ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల కోటి, యువమోర్చా మండల అధ్యక్షుడు సుదగాని ప్రమోద్, నాయకులు మురికి మనోహర్, కొండ్లే రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మహ్మద్ ప్రవక్త జన్మదినం

చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మహ్మద్ ప్రవక్త సల్లల్లాహు వలే హీ వసల్లం జన్మదినాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు అన్నదానం చేశారు. అనంతరం ముస్లిం మతపెద్ద జలీల్ మాట్లాడారు. మహ్మద్ ప్రవక్త సూచించిన విధంగా ప్రజలందరూ సన్మార్గంలో నడుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో షరీఫ్, మసీద్ కమిటీ సభ్యులు, కలామ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు భాషమీయ, కార్యదర్శి పరికి మధూకర్, తదితరులు పాల్గొన్నారు.